

# అనుగ్రహా మాలామంత్రము

- దుర్గాష్టమి
- అనుగ్రహ మాలామంత్రం అవతరణ
- భౌతిక గాయత్రి
- సూక్ష్మ గాయత్రి
- కారణ గాయత్రి
- యజ్ఞవిద్య
- ధునీవాలా బాబా
- గాంధీగారు
- శ్రీచక్రము

# అనుగ్రహా మాలామంత్రము



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

ఎడిటర్ : పి. సీతారాముడు

శ్రీతారణ నామ సంవత్సరం,
చైత్ర బహుళ చతుర్దశి, ఆదివారం.
18.4.04.

వెల : రూ. 3.00 (పోస్టేజి అదనం)

ప్రతులకు :
పి. సీతారాముడు,
H/o. శ్రీ కె. భాస్కరరావు,
7-3-14, నర్సయ్య అగ్రహారం,
భీమవరం - 534 203.
ఫోన్ నెం. 08816 - 231755.

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.

ప్రింటర్స్ :
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.



# అనుగ్రహ మాలామంత్రము

22.1.04 రాత్రి
శ్రీ దుర్గా గాయత్రీ శక్తిపీఠం, భీమునిపట్నంలో
మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసం నుండి

శ్రీ మహేష్ కుమార్, శ్రీదేవి దంపతులు,
డెంకినీకోట, తమిళనాడు వారి సౌజన్యంతో

ఓం............ ఓం............ ఓం............

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః

అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవే నమః

అనుగ్రహ మాలామంత్రము చాలా విచిత్రమైన పరిస్థితుల్లో బయటకు వచ్చింది. మన వాళ్ళందరూ నెల్లూరు దగ్గర ఉన్న కాకువాయికి వచ్చారు. విపరీతమైన వర్షం. మేము ఒంగోలు నుంచి అక్కడకు వెళ్ళాం.

అక్కడ 24 లక్షల గాయత్రీ మంత్ర జప స్థూపాన్ని మనవాళ్ళు కట్టారు. మేస్త్రీలు కాదు, ఏమీ చేతకాని బ్యాంక్ ఆఫీసర్స్, లెక్చరర్స్ వర్షంలో ఆ స్థూపాన్ని కట్టారు. దసరా నవరాత్రులలో జరిగిన కేంప్ అది.

అందులో మాకు అక్కడ భగవంతుడు ఇచ్చిన వరం ఏమిటంటే, ముళ్ళు. ముళ్ళు గుచ్చుకోని వాళ్ళు అంటూ ఎవరూ లేరు. నాతో చెప్తే, "కష్టపడకుండా ఏం రాదు బాబూ, ముళ్ళు గుచ్చుకోకుండా మత్తుమందు ఉండాలి అంటే అది సాధన అవదు'' అని చెప్పాను.



అప్పుడు ఎవరో ఇవాళ "దుర్గాష్టమి" అన్నారు. అసలు మేము అదంతా మర్చిపోయాం. వచ్చింది నవ రాత్రులు కోసమే అయినా ఈ కట్టడాలు వాటిలో పడి పోయాం. సరే సాయంత్రం ఈ విషయం చర్చకు వస్తే "సరే అయితే నేను స్నానం చేసి రెడీ అవుతాను, మీరు కూడా స్నానం చేసి కరెక్ట్‌గా 12 గంటలకి నా దగ్గరకు వచ్చేయండి" అన్నాను. ఎంచేతంటే,

❋ దుర్గాష్టమినాడు అర్ధరాత్రి కరెక్ట్‌గా 12 గంటలకి
ఎవరైనా ధ్యానంలో కూర్చోగలిగితే,
గ్యారంటీగా వాడికి ధ్యానసిద్ధి వచ్చేస్తుంది.
ఆ టైమ్ మహిమ అది.

ఆ ఉద్దేశ్యంతోనే ధ్యానం చేసుకుందాం అని వాళ్ళందర్నీ రమ్మన్నాను. రాత్రి పదకొండున్నరో ఎంతో అయింది. అందరూ మెల్లిమెల్లిగా వస్తున్నారు. వర్షం కురుస్తోంది. మామూలు వర్షం కాదు, రోడ్లు అవీ తెగి పోయాయి. అంచేత ఎలాంటి వర్షం కురుస్తోందో మీరు ఊహించుకోవచ్చు. కరెంట్ లేదు. కాని లాంతరో, క్రొవ్వొత్తో ఏదో ఉంది. వెలుతురు మాత్రం ఉంది. కానీ కరెంట్ లేదు. అందరూ పనులు ముగించేసుకుని వచ్చేశారు. కూర్చుని ఉన్నాం.

✧ ఆ కూర్చుని ఉన్నప్పుడు ఆ వాతావరణంలో ఈ అనుగ్రహ మాలామంత్రం డిసెంట్ అయింది.

అనుగ్రహ మాలామంత్రం అక్షరాలు అలాగ దిగుతూవుంటే వాటిని నేను చూసి చదివాను. చదివేక అదేంటో నాకు అర్థమైంది. చదువుతున్నప్పుడు అదేంటో నాకు తెలీదు. సరే వాళ్ళు దాన్ని దీక్షలాగ తీసుకున్నారు.

ఓం భూర్భువః స్వః
హ్రీం శ్రీం క్లీం
తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్
హ్రీం శ్రీం క్లీం ఓం
క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం శ్రీం

ఇదీ అనుగ్రహ మాలామంత్రం.

గాయత్రి మూడు రకాలుగా ఉంటుంది.

✧ ఒకటేమో భౌతిక జగత్తులో ఈ జ్ఞాన విజ్ఞానానికి సంబంధించినటువంటి గాయత్రీ మంత్రము.



ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

✧ ఇది కాక సూక్ష్మ గాయత్రి అని ఉంది. దాన్నే మనం షోడశీ మంత్రం అంటాం.

క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం శ్రీం

ఇది షోడశీ మంత్రం. ఈ రెండు మంత్రాలకి అనుసంధానంగా 3 బీజ మంత్రాలు కలుపుతాం మనం.

హ్రీం శ్రీం క్లీం

అవి గాయత్రీకి సంబంధించిన బీజ మంత్రాలే.

♣ సరస్వతీదేవికి సంబంధించిన బీజ మంత్రం హ్రీం. లక్ష్మీదేవికి సంబంధించిన బీజ మంత్రం శ్రీం. కాళికాదేవికి సంబంధించిన బీజ మంత్రం క్లీం.

❀ అంచేత ఈ 3 బీజ మంత్రాలు, సూక్ష్మ గాయత్రి, భౌతిక గాయత్రి కలిపిన మంత్రము అనుగ్రహ మాలామంత్రము. కానీ ఈ మంత్రం మిమ్మల్ని కారణ గాయత్రిలోకి తీసుకెళ్ళాలి.

✧ కారణ గాయత్రి అంటే సో హం.

ఈ "సో హం" అని మీరు ఉచ్చారణ చేయకూడదు.

చాలామంది సో హం చేస్తోన్నప్పుడు గాలి పీలుస్తోన్నప్పుడు 'సో' అని, వదుల్తోన్నప్పుడు 'హం' అని నోటితో అంటారు. అప్పుడది జప గాయత్రి అవుతుంది, అజపా గాయత్రి అవదు.

❋ ఆ పేరులోనే తెలుస్తోంది కదా, అజపా గాయత్రి అంటే మీరు జపం చేయకూడదు. సో హం అని మీకు వినిపిస్తుంది. అది కారణ గాయత్రి.

అంచేత గాయత్రిలో ఉన్న ఈ 3 లక్ష్యాల్ని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకుంటే ఏమర్థమవుతుంది అంటే,

✧ మనిషిలో ఈ భౌతిక గాయత్రిని కంట్రోల్ చేసే శక్తిని సూర్యుడు అంటాం. సవితా శక్తి.

✧ సూక్ష్మ గాయత్రిని కంట్రోల్ చేసే శక్తిని చంద్రుడు అంటాం. సోముడు.

✧ అజపా గాయత్రిని కంట్రోల్ చేసే శక్తి అగ్ని.

❋ ఈ మూడింటిలో
అజపా గాయత్రిని మనం ఉచ్చారణ చేయం.
సూక్ష్మ గాయత్రిలో అర్థం లేదు.
భౌతిక గాయత్రిలో అర్థం ఉంది.



లలితా సహస్రనామాల్లో చంద్ర సూర్యాగ్ని లోచన అని వస్తుంది. గాయత్రి, షోడశీలాగే అగ్ని ఉపాసన కూడా చాలా పెద్ద సైన్స్.

అగ్ని ఉపాసన అంటే కారణ గాయత్రి లేక అజపా గాయత్రి ఉపాసన. ఈ అగ్ని ఉపాసన దత్తాత్రేయ సాంప్రదాయంలో ఉంది. గురువుగారి యజ్ఞ విద్య కూడా అదే. అఖండ జ్యోతి కూడా అదే.

❋ ఈ మూడింటిలో స్థూల గాయత్రి నుంచి సూక్ష్మ గాయత్రికి వెళ్ళి, సూక్ష్మ గాయత్రి నుంచి మనం అజపా గాయత్రికి వెళ్ళాలి. అదీ మన లక్ష్యం.

అంచేత నిరంతరం గాయత్రీ చేస్తూ కూర్చోవటమే కాకుండా మొత్తం మన లక్ష్యం గుర్తుంచుకోండి.

ఈ ఒక 100 మంది మీరు కాస్త చెప్పినట్టు చేయగలిగితే ఈ 3 సంవత్సరాలలో మొత్తం మన లక్ష్యానికి మిమ్మల్ని తీసుకెళ్ళిపోతాను.

ధునీవాలా బాబా పేరు మీలో ఎంత మంది విన్నారు? 1930లో ఆయన 4వ సారి శరీరం వదిలేశాడు. మనుష్యులకి చూపించటానికి అంతకంటే ముందు 3 సార్లు ఆయన చనిపోయి మళ్ళీ బ్రతికాడు. ఇవన్నీ కూడా

గెజెట్ పబ్లికేషన్స్‌లో ఆ కాలపు కలక్టర్స్ మా కళ్ళ ముందు ఇది జరిగింది అని వ్రాశారు.

మొదటిసారి శరీరాన్ని నూతిలో వదిలేశాడు.
రెండవసారి నదిలో వదిలేశాడు.
మూడవసారి అగ్నిలో వదిలేశాడు.

ఎందుకలా చేశాడు అనేదానికి అనేక కారణాలు ఉన్నాయి. ఆయన దగ్గరికి వెళ్ళి బాబా మా అమ్మాయికి పెళ్ళి చేయాలి అంటే ఇసుక తీసి ఇచ్చేవాడు. ఇంటికెళ్ళి చూసుకుంటే అది బంగారంగా మారిపోయేది.

యజ్ఞ విద్య కూడా అది చేస్తుంది.

❋ యజ్ఞవిద్యలో మీరు ఏది కావాలంటే అది యజ్ఞ కుండంలోంచి పుట్టించవచ్చు.

ద్రుపదుడికి ద్రోణాచార్యుడు మీద ఒళ్ళు మండి యజ్ఞం చేస్తే ద్రౌపది యజ్ఞకుండం లోంచే వచ్చింది, దృష్టద్యుమ్నుడు యజ్ఞకుండంలోంచే వచ్చాడు.

అవి హరికథలు మాత్రం కావు. గ్యారంటీగా జరుగుతాయి. మీరు కూడా చేసి చూపించవచ్చు. గురువు గారు చేసి చూపించారు. కానీ ఇదంతా చెయ్యాలంటే థీరీ ముందు బాగా రావాలి. కొంచెం ప్రాక్టీస్ ఉండాలి.



❋ థీరీ, ప్రాక్టీస్ లేకుండా ఈ మేజిక్కులు మేం చేసే యగలం. అంటే, 24 లక్షల మంత్రజపం 24 ఏళ్ళు చేయటానికి గురువుగారు వాళ్ళు వెర్రాళ్ళా?

సాధన ముఖ్యం!

నెలకి 24 లక్షల గాయత్రీ మంత్రజపం ఇక్కడ జరిగేటట్టు చూసుకుంటే ఈ మేజిక్కులన్నీ ఇక్కడ జరుగుతాయి. ఆ మేజిక్ 24 లక్షల సంఖ్యలో ఉంది.

అగ్నివిద్య గురించి, ధునీవాలా బాబా గురించి చెప్తూ చెప్తున్నాను. ఆయన మీదకి పోకిరీ పిల్లలు చనిపోయిన బొద్దింకలు, పాములు విసిరేవారు. ఆయనకు తగలగానే వాటికి ప్రాణం వచ్చి వెళ్ళిపోయేవి. అనేక మంది చూశారు. యజ్ఞము, అగ్నికి ఆ శక్తి ఉంది.

ధునీవాలాబాబా గురించి చెప్పే వాటిలో అన్నిటికంటే గొప్పదయిన విషయం ఏమిటంటే, ఆయన దగ్గరకి గాంధీగారు వచ్చారు. 1930లో ఈయన శరీరం వదిలేశాడు, గాంధీగారు ఏ 1925లోనో వచ్చుంటారు. వస్తే ఆయనతో చెప్పారట,

✤ "నీకు స్వాతంత్ర్యం అయితే ఇస్తానుకాని, నీకు గోలీ కూడా ఇస్తాను" అన్నాడట.

ఎందుకు ఇది చెప్తున్నాను? ఈశ్వరేచ్ఛ. మనకు అది తెలియాలి. "నీకు స్వాతంత్ర్యము వస్తుంది, గుండు కూడా వస్తుంది."

*గుండు ఎందుకొచ్చింది!*

ఈస్ట్ పాకిస్తాన్, వెస్ట్ పాకిస్తాన్ అని భారత దేశానికి చేతులు పోయేటట్టు చేశావు. దేశం ముక్క ముక్కలైపోయింది. చేసిన తప్పుని ఇప్పటికీ సవరించు కోలేక ఛస్తున్నాం మనం.

గడిచిపోయిన తర్వాత వాళ్ళు తప్పు చేశారు, వీళ్ళు తప్పు చేశారు అని మనం చాలా ఈజీగా చెప్ప వచ్చు. అంచేత గాంధీని కించపర్చటానికి నేను చెప్పటం లేదు. కానీ గాంధీ మనస్సులో ఉన్న ఆ చేతనత్వాన్ని అర్థం చేసుకుని ఆయన అప్పుడే చెప్పాడు, "నాయనా! నువ్వు చేసిన పనులు కరెక్ట్‌గానే ఉన్నాయి, భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తుంది. కానీ వ్యక్తిగతంగా నువు చేసింది కరెక్ట్‌గా లేదు. అంచేత నీకు గోలీ వస్తుంది."

ఒకసారి ఏం జరిగిందిట, గాంధీ బొంబేలో ఉన్నాడు, ధునీవాలాబాబా వాళ్ళు ఖాండ్వాలో ఉన్నారు. "చూడండి ఆ పిచ్చివాడు ఏం అంటున్నాడో" అన్నాడు. ఇక్కడున్న అందరికీ గాంధీగారి స్పీచ్ వినిపించింది.



☺ అధ్యాత్మికత అంత గొప్పదంటే, పిల్లలకు ఆ విద్య నేర్పకుండా, ఎందుకయ్యా ఈ పనికిరాని అడుక్కు తినే చదువుల మీద వెంపర్లాడతారు మీరు?

నాకు అది ఎప్పటికీ అర్థం కాదు.

ఇది మంచిదని అర్థమవుతోంది కదా! ఈ విద్య నేర్చుకున్నవాళ్ళ వెంట అందరూ పడతారని మీకు తెలుసుకదా! ఒక ఐదారేళ్ళు దీని మీద మీరు కష్టపడి చూపించండి. మీరు చూసుకోండి ముందు. మీకు నమ్మకం వచ్చాకే చెప్పండి మీ పిల్లలకి. ఒక అయిదేళ్ళు ఒక మంచిపనికి మీరు సహాయపడలేరా?

ఖాండ్వా ఆ అజపా గాయత్రీ సాధనకి, అగ్ని ఉపాసనకి చాలా విశేషమైన స్థలం. సో హం సాధనకు అగ్ని చాలా బాగా పనిచేస్తుంది. ఆ సుషుమ్న నాడి అగ్ని.

ఆ విద్య మనం నేర్చుకోవాలి. కాని ఎలిమెంటరీ ఎప్పుడూ బోర్ కొడుతుంది. ఫార్ములాలు కంఠతా పట్టాలి, ఎ.బి.సి.డీలు నేర్చుకోవాలి. గ్రామర్ నేర్చుకోవాలి.

⊕ కానీ వచ్చాక మీ జీవితాలు మారిపోతాయి.

భారతదేశపు భవితవ్యత ఈ ఆధ్యాత్మిక విద్యని ప్రపంచానికి అందచేయటం.

మనకే తెలీదు ఆధ్యాత్మిక విద్య అంటే ఏమిటో. ఏదో చిన్న చిన్న తలనొప్పులు, రోగాలు అవీ పోగొట్టుకోవటానికి పనికొస్తుంది అనుకొంటున్నాం.

✧ అసలు మొత్తం ప్రపంచాన్ని శాసించవచ్చు.

అంచేత ఆ మూడింటి కాంబినేషన్‌ని మీరు గుర్తుంచుకోండి. ఈ మంత్రంతో మీకు ఆ అనుగ్రహము వస్తుంది కాబట్టి అనుగ్రహ మాలా మంత్రము అన్నారు.

గాయత్రి,
సూక్ష్మ గాయత్రి,
కారణ గాయత్రి లేదా అజపా గాయత్రి.

ఈ మూడింటి కలయిక ఆ మంత్రం.

జపం చేసేది కాదు కనుక అజపా గాయత్రీని అక్కడ వ్రాయలేదు.

✵ కానీ ఈ అనుగ్రహ మాలామంత్రం చేస్తూవుంటే ఆటోమాటిగ్గా అజపా గాయత్రీలోకి వెళ్ళిపోతాం.

కానీ ముందు మీరు గాయత్రిని పట్టుకుని అవగాహన చేసుకోండి. తరవాత అనుగ్రహ మాలా మంత్రం. ముందు స్థూల గాయత్రి అయ్యాక కదా సూక్ష్మ గాయత్రి.



కానీ మీలో ఇంట్రెస్ట్ ఉండి సూక్ష్మ గాయత్రి గురించి నేర్చుకుంటాం అన్నవాళ్ళు శ్రీచక్రం మీద ఉన్న పుస్తకాలు మీరు చదువుకోవచ్చు. మొత్తము శ్రీచక్రము సూక్ష్మ గాయత్రి. శ్రీచక్రము మీద త్రిపుర రహస్యోపనిషత్ అని ఒక ఉపనిషత్ కూడా ఉంది.

అవి నేర్చుకుంటూ అనుగ్రహ మాలా మంత్రాన్ని ఎప్పుడైనా, ఎలాగయినా చేసుకోవచ్చు. ఎటొచ్చి మనస్సు దాని మీద పెట్టుకుని చేసుకోండి.

స్వస్తి.

